


ఎంపీ టికెట్లపై నిరాసక్తి

మాకొద్దంటే..మాకొద్దు

అటు టిడిపి, ఇటు వైసిపిలోనూ ఇదే తీరు



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వచ్చే సార్వత్రిక ఎన్నికలకు పార్లమెంటు స్థానాలకు పిలిచి టిక్కెట్టు ఇస్తామంటే...మాకొద్దంటే..మాకొద్దు అంటూ నిరాసక్తత చూపుతున్నారు. ఇటు అధికార వైసిపిలోనూ అదే పరిస్థితి ఉండగా అటు ప్రతిపక్ష టిడిపిలోనూ అదే తీరు కొనసాగుతోంది. పార్లమెంటు స్థానాలకు పోటీ చేయడానికి నేతలెవరూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. తమకు అసెంబ్లీ స్థానాలే కావాలంటూ పట్టుబడుతున్నారు. వైసిపి ఇప్పటికే రెండు పార్లమెంటు స్థానాలకు సమన్వయకర్తలను నియమించింది. పెనుకొండ అసెంబ్లీ నుంచి ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి శంకర నారాయణను ఇప్పుడు అనంతపురం పార్లమెంటు సమన్వయకర్తగా నియమించారు. ఆయన కూడా అసెంబ్లీ స్థానంపైనే మక్కువతో ఉన్నారు. అయితే ఇప్పటికే ఆయన సిట్టింగు స్థానంలోకి మంత్రి ఉషచరణ్ శ్రీని నియమించారు. ఆమె అక్కడ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. కాని ఆయన అనంతపురం పార్లమెంటు కంటే పాత స్థానమైతేనే బాగుంటుందన్న అభిప్రాయంలోనున్నట్టు తెలుస్తోంది. అయితే అధిష్టానం నిర్ణయం తీసుకోవడంతో చివర్లోనైనా మార్పు జరగకపోతుందా అని ఎదురు చూసే పరిస్థితుల్లోనున్నట్టు సమాచారం. ఇక హిందూపురం పార్లమెంట్ స్థానానికి గోరంట్ల మాధవ్ స్థానంలో కర్నాటకకు చెందిన శాంతను ప్రకటించారు. ఆమె కొత్త కావడంతో ఇక్కడ అందరిలో కలసి పనిచేసే ప్రయత్నంలో నున్నట్టు తెలుస్తోంది. ఇక తెలుగుదేశం పార్టీలోనూ ఇద్దరు మాజీ ఎంపీలనే బరిలో దింపే ఆలోచనలో పార్టీ అధిష్టానమున్నట్టు ప్రచారం నడుస్తోంది. అనంతపురం మాజీ పార్లమెంటు సభ్యులు అయిన కాలవ శ్రీనివాసులు 2014 ఎన్నికల్లో రాయదుర్గం అసెంబ్లీకి దిగి గెలుపొందటమే కాకుండా మంత్రి అయ్యారు. 2019 ఎన్నికల్లోనూ ఆయన అక్కడి నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. ఇప్పుడు ఆయన్ను తిరిగి అనంతపురం పార్లమెంటుకు పంపించే యోచన చేస్తున్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఆయన రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని చెబుతుండటం గమనార్హం. ఈ మేరకు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరీ ప్రకటించారు. ఇక హిందూపురం పార్లమెంటు స్థానానికి బికె.పార్థసారథిని బరిలో దింపే ఆలోచనలో అధిష్టానమున్నట్టు తెలుస్తోంది. అయితే ఆయన పెనుకొండ అసెంబ్లీ టిక్కెట్టు పైనే మొగ్గు చూపుతున్నారు. పార్లమెంటుకు పోటీ చేయడానికి విముఖత వ్యక్తం చేస్తున్నారు. గతంలో నిమ్మలకిష్టప్ప పోటీ చేశారు. ఆయనకు ఈసారి టిక్కెట్టు లేదని అధిష్టానం సంకేతం కూడా ఇచ్చినట్టు తెలుస్తోంది. బికె.పార్థసారథి వద్దంటే ఎవరిని పార్లమెంటు బరిలో దింపుతారన్న చర్చ కూడా నడుస్తోంది. ఏది ఏమైనా రెండు ప్రధాన పార్టీల్లోనూ పార్లమెంటు స్థానాలకు పోటీ చేయడానికి ముఖ్య నేతలెవరూ ముందుకు రావడం లేదు. దీనికి ప్రధాన కారణం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అయితే స్థానికంగా ప్రజలతో మమేకం అయ్యేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. పార్లమెంటు స్థానానికి అయితే ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకునే ముందుకెళ్లాల్సి ఉంటుంది. నేరుగా ప్రజలతో మమకం పనిచేయడానికి కొన్ని రకాలైన అడ్డంకులు ఉండే అవకాశాలుండనున్నాయి. అదే విధంగా ప్రభుత్వం ఏర్పడితే మంత్రి కూడా అయ్యే అవకాశముంది. అదే పార్లమెంటుకుపోతే అవేవి ఉండవన్న ఉద్దేశ్యంతోనే సీనియర్ నాయకులెవరూ పార్లమెంటు స్థానంపై ఆసక్తి చూపడం లేదని రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది.

టిడిపిలో టికెట్ల టెన్షన్



హైదరాబాద్‌లో నేతల చక్కర్లు

టికెట్ల ఖరారు నేపథ్యంలో ప్రయత్నాలు ముమ్మరం

సమయం దగ్గర పడుతుందంటూ ఆందోళన

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

టిడిపి జిల్లా నేతల్లో టెన్షన్ మొదలైంది. వచ్చే వారంలో అభ్యర్థిత్వాలను ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేయనుందన్న ప్రచారం నేపథ్యంలో స్థానాలను పదిలం చేసుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే నేతలంతా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చుట్టూ తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో చక్కర్లు కొడుతున్నారు. వారిద్దరు గత రెండు రోజులుగా అక్కడే ఉండటంతో నేతలంతా అక్కడికి బయలుదేరి వెళ్లారు. ఇద్దరు నేతలను కలసి తమ స్థానాలను పదిలం చేసుకునే పనిలోపడ్డారు. వైసిపి ఇప్పటికే ఆరు జాబితాలను విడుదల చేసింది. అనంతపురం ఉమ్మడి జిల్లాకు సంబంధించి కూడా సగం స్థానాలను ఖరారు చేసింది. తక్కిన స్థానాలపైనా కొంత స్పష్టత ఉంది. ఈ నేపథ్యంలో టిడిడి కూడా అభ్యర్థులను ఖరారు చేసే ప్రయత్నాల్లో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే వైసిపి ఈసారి పెద్దఎత్తునే మార్పులు చేపట్టింది. ఇప్పటి వరకు ప్రకటించిన ఏడు అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంటు స్థానాల్లోనూ మార్పులతోనే ప్రకటించింది. ఈ నేపథ్యంలో టిడిపి కూడా కొన్ని మార్పులు చేసే అవకాశాలున్నట్టు ప్రచారం నడుస్తోంది. సీనియర్లుగానున్న స్థానాల్లోనూ మార్పులు చేసే సూచనలు కనిపిస్తుండటంతోనే నేతల్లో టెన్షన్ నెలకొంది. ఇప్పటికే కొంత మంది నేతలకు అటువంటి సంకేతాలను ఇచ్చినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా టిడిపికి జనసేన, బిజెపిలతోనూ పొత్తులు దాదాపు ఖరారు అయినట్లు కనిపిస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఒకటి, రెండు స్థానాలు ఆ పార్టీలకు అవకాశం కల్పించే సూచనలున్నాయి. అవి ఏ స్థానాలుంటాయన్న దానిపై కూడా చర్చ నడుస్తోంది. అవిపోనూ ఇతర స్థానాల్లో ఎటువంటి మార్పులుండనున్నాయన్నది తెలియాల్సుంది. అంతేకాకుండా అటు పరిటాల కుటుంబం, ఇటు జెసి కుటుంబం నుంచి రెండు స్థానాలు కోరుతున్నారు. ముందున్న రాప్తాడుతోపాటు ధర్మవరం టిక్కెట్టు తనదేనని శ్రీరామ్ చెబుతున్నారు. మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ప్రస్తుతం బిజెపిలోనున్నప్పటికీ అవకాశం దొరికితే టిడిపిలోకి తిరిగి రావాలని చూస్తున్నారు. లేకపోతే పొత్తుల్లో బిజెపికి కేటాయించిన ఒకేటనన్నట్టుగానున్నారు. ఈ మార్పు జరిగితే శ్రీరామ్‌కు అక్కడ చోటు ఉండవకపోవచ్చు. అయితే ఈ నాలుగేళ్లుగా తానే ఇన్‌ఛార్జిగా ఉన్నాను కాబట్టి ధర్మవరం అభ్యర్థిని తానేని శ్రీరామ్ చెబుతున్నారు. ఇక జెసి కుటుంబం నుంచి తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గాని జెసి అస్మిత్‌రెడ్డి ఉన్నారు. ఆయన స్థానంలో ఎటువంటి మార్పు ఉండే అవకాశాలు కనిపించడం లేదు. అయితే అనంతపురం పార్లమెంటు అభ్యర్థిగా జెసి.పవన్‌కుమార్‌రెడ్డికి తిరిగి అవకాశం లభిస్తుందా లేదా అన్నది చర్చ నడుస్తోంది. వైసిపి కురుబ సామాజిక తరగతికి చెందిన మాజీ మంత్రి శంకరనారాయణను బరిలోకి దింపింది. దానికి అనుగుణంగా టిడిపి కూడా బిసిలకే ప్రాధాన్యతనిస్తే ఎలాగుంటున్న ఆలోచనలోనున్నట్టు సమాచారం. ఆ రకంగా మార్పు చేపడితే జెసి.పవన్‌కుమార్‌రెడ్డికి ఏ రకంగా ప్రాధాన్యత కల్పిస్తారన్న చర్చ కూడా నడుస్తోంది. ఇక సీనియర్లుగానున్న కాలవ, బికె. పార్థసారథిలను పార్లమెంటు అభ్యర్థులుగా మార్చే అవకాశాముందని చెబుతున్నారు. అయితే వారిద్దరూ అందుకు సుముఖంగా లేరు. వీటన్నింటి నేపథ్యంలో టిడిపి సీట్ల సర్దుబాట్లు ఏ రకంగా ఉండనున్నాయన్నది ఆసక్తికరంగా మారింది. ఇవన్నీ కూడా త్వరలో ఖరారయ్యే అకాశం కూడా ఉండటంతో నేతల్లో ఉత్కంఠ నెలకొంది.

ప్రజలకు మంచి చేసే పార్టీకే పట్టం కట్టండి

ఎమ్మెల్యే బాలకృష్ణ

ప్రజాశక్తి-హిందూపురం

ప్రజలకు మంచి చేసే పార్టీకి పట్టం కట్టాలని స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ కోరారు. పట్టణంలోని శ్రీకంఠపురంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వడ్డెర సంఘం నాయకులు బాలకృష్ణను గజ మాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో తమ పార్టీ అధికారం లేకపోయినప్పటికి ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను తన సొంత నిధులతో చేశానని అన్నారు. వైసిపి వైఫల్యంతోనే ఆపార్టీ నాయకులు టిడిపిలోకి పెద్ద సంఖ్యలో చేరుతున్నారన్నారు. వైసిపి నుంచి వచ్చిన వారికి పూర్తిగా భద్రత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. గతంలో గ్రామాల్లో, పట్టణాల్లో అభివృద్ధి చేసింది టిడిపి ప్రభుత్వమే అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో కనీస అభివృద్ధి చేయక పోవడంతో ప్రజాప్రతినిధులు ప్రజల్లోకి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. 5 సంవత్సరాల వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. నియోజక వర్గంలో కనీస అభివృద్ధి చేపట్టలేదన్నారు. దీంతో ప్రజలకు అవసరమైన వాటిని గుర్తించి తన సొంత నిధులతో అభివృద్ధి చేశామన్నారు. వడ్డెరలకు 30శాతం రిజర్వేషన్ కల్పించింది టిడిపి ప్రభుత్వమే అన్న విషయం అందరూ గుర్తు చేసుకోవాలని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కుల మతాలకతీతంగా మంచి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, వడ్డెర సంఘం నాయకులు అంజినప్ప, దుర్గా నవీన్, కౌన్సిలర్ మంజుళ, శ్రీదేవి, పరిమళ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



వడ్డె ఓబన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించండి

కలెక్టర్ అరుణ్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

త్వరలో జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ పక్రియ పై ఎన్నికల అధికారులు పూర్తి అవగాహన కలిగి సమర్థవంతంగా పోలింగ్ విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అరుణ్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు జరిగిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఒ కొండయ్య, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, కదిరి ఆర్డీవో వంశీకృష్ణ, పుట్టపర్తి ఆర్‌డిఒ భాగ్యరేఖ, ధర్మవరం ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, మడకశిర నియోజకవర్గంలో ప్రత్యేక అధికారి గౌరీ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేకుండా ముందుగానే అవగాహన చేసుకుని పొరపాట్లు జరగకుండా చూడడమే ఎన్నికల పోలింగ్ విధులలో అతి ప్రధానమైన బాధ్యతగా భావించాలన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన ఓటుహక్కును అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకునే విధంగా లోటుపాట్లు లేకుండా పోలింగ్ విధులకు సిద్ధం కావాలని సూచించారు. ఈవీఎంల సీలింగ్ నుంచి మాక్ పోలింగ్ వరకు గత ఎన్నికల కంటే ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయని వీటిని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలని చెప్పారు. ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని సరైన అవగాహన కలిగి ఉంటే క్రింది స్థాయి ప్రొసీడింగ్ ఆఫీసర్లు అసిస్టెంట్ ప్రొసైడింగ్ ఆఫీసర్లకు సక్రమంగా అవగాహన కల్పించగలుగుతారని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని మాస్టర్ ట్రైనర్లు పూర్తిగా పోలింగ్ విధులను అర్థం చేసుకుని క్రింది స్థాయి సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలన్నారు. ఎన్నికల కమిషన్ అందించిన ఆర్ఒ హ్యాండ్ బుక్కును తప్పనిసరిగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఎన్నిక కూడా కొత్తగానే ఉంటుందని భావించి పోలింగ్ పక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు సిద్ధం కావాలన్నారు. వివిధ పత్రికలో వచ్చిన వాటికి సంబంధించి పూర్తి వివరాలను సంబంధించిన ఎఇఆర్‌ఒల నుంచి తెప్పించుకోవాలని రాజకీయ పార్టీల నాయకులు అందజేసే ఫిర్యాదులను ఎలక్షన్ సెల్ డిప్యూటీ కలెక్టర్ తీసుకుని పరిశీలించాలని అన్నారు. ఇఆర్‌ఒలు అందరూ వాటికి సంబంధించిన నియోజకవర్గ పరిధిలో రూట్లు ఒక్కసారి పరిశీలించుకోవాలని సూచించారు. ఎఇఆర్‌ఒలు ప్రతి మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలు వాటికి సంబంధించిన రూట్లలో పోలింగ్ కేంద్రాలలో గల సౌకర్యాలను పరిశీలించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఎంఇఒల అందరితో సమావేశం నిర్వహించి వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఏమైనా పనులు పెండింగ్లో ఉంటే దానికి సంబంధించి నిధులు మంజూరు చేసి ఫిబ్రవరి 21 కల్లా పనులు పూర్తిచేసి నివేదిక పంపించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఇఆర్‌ఒలు అందరు తాము ఉన్న స్ట్రాంగ్ రూములను పరిశీలించాలని ఏవైనా సమస్యలు ఉంటే వాటికి సంబంధించిన వివరాలు పంపించాలన్నారు. అనంతరం డిఆర్‌ఒ పోలింగ్ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు సద్వినియోగం చేసుకొని సజావుగా ఎన్నికలు నిర్వహించే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాలు దాటినా దరి చేరని అభివృద్ధి

భారత్‌నగర్‌లో అభివృద్ధి ఎప్పుడు..?

మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు

పట్టించుకోని పాలకులు, అధికారులు

ఇల్లు లేని నిరుపేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ఎంచుకుని వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇందిరమ్మ కాలనీల పేరిట పేదలకు ఇంటి స్థలాలను కేటాయించి గృహాలు మంజూరు చేశారు. అలా ఏర్పడిందే భారత్ నగర్ కాలనీ. ఇది ఒక మారు మూల ప్రాంతం కాదు. హిందూపురం రూరల్ మండలంలోని కిరికెర మేజర్ పంచాయతీ పరిధిలోని కాలనీ. హిందూపురం పట్టణానికి సమీపంలో ఉంది. కాలనీ ఏర్పడి రెండు దశాబ్దాలు కావస్తున్నా అభివృద్ధి దరి చేరడం లేదు.రెండు బోరు బావులు ఉండి నీరు సమృద్ధిగా ఉన్నప్పటీకీ కాలనీవాసులకు నీటి ఎద్దడి తప్పడం లేదు. కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అటు పాలకులు, ఇటు అధికారులు ఏమాత్రం పట్టించుకోని భారత్ నగర్ పై ప్రత్యేక కథనం.

ప్రజాశక్తి-హిందూపురం

2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హిందూపురం పట్టణంలో నివాసం ఉంటున్న వారితో పాటు బసవనపల్లి ప్రాంతాల్లో నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఇళ్లస్థలాలను ఇవ్వడంతో పాటు గృహ నిర్మాణాలు మంజూరు చేసింది. భారత్ నగర్ అన్న పేరుతో కాలనీఏర్పాటు చేసుకుని చాలా మంది ఇళ్ల నిర్మాణాలను చేసుకుని దాదాపు 18 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. నాటి నుంచి నేటి వరకు భారత్ నగర్‌లో కనీస సౌకర్యాలు లేవు. అటు పాలకులు, ఇటు అధికారులు అటు వైపు చూడడం లేదు. కనీస సౌకర్యలు లేక పోయినప్పటికి ఎదో ఒక రోజు తమ ప్రాంతంలో సౌకర్యాలను కల్పిస్తారన్న నమ్మకంతో దాదాపు 250 మంది గృహాలను నిర్మించుకుని జీవనం చేస్తున్నారు. ఇప్పటికి 18 సంవత్సరాలు గడిచినా కాలనీలో రోడ్లు లేవు, కాలువలు లేవు. కనీసం పూర్తి స్థాయిలో విద్యుత్ సౌకర్యం కూడా లేదు. ఇలాంటి పరిస్థితులోల ఎలా నివాసం ఉండాలనిఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలంలో అయితే ఈ ప్రాంతంలో మరీ దారుణంగా వుంటుంది. రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో వర్షపు నీరంతా రోడ్లపై వస్తుంది. దీంతో పాటు ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు పెరిగాయి. ఇలా పెరగడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి ఈ ప్రాంత ప్రజలు విషజ్వరాల బారిన పడుతుంటారు.

నీరున్నా తొలగని నీటి సమస్య

భారత్‌నగర్ రెండు బోరు బావులు ఉన్నాయి. వీటిలో నీరు సమృద్ధిగా ఉన్నాయి. పైపు లైన్ వేయించి వీధి కొళాయిలు ఏర్పాటు చేయిస్తే ఆ ప్రాంతంలో నీటి సమస్య ఉండదు. అయితే ఇలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గత నెల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పర్యటన సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తూతూ మంత్రంగా నాసిరక పైపులతో పైప్ లైన్ వేయించారు. వేసిన మూడు రోజులకే అవి పగలి పోయాయి. వాటిని మరమ్మతు చేయించాలని కోరినప్పటికి ఎవరు స్పందించక పోవడంతో ఆ ప్రాంత ప్రజలే చందాలు వేసుకుని మరమ్మతులు చేయించుకున్నారు.

కనిపించని సచివాలయ వ్యవస్థ

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల చెంతకే పాలన అంటు సచివాలయ వ్యవస్థను తీసుకు రావడంతో పాటు ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌లను నియమించింది. అయితే ఈ ప్రాంతంలో 250 నివాసాలు ఉన్నప్పటికి ఒక వాలంటీర్ మాత్రమే ఉన్నారు. ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారి కార్డులను మ్యాపింగ్ చేయక పోవడంతో వీరందరు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇక్కడ నివాసం ఉంటున్నా వారందరి రేషన్ కార్డులను మ్యాపింగ్ చేసి, స్థానికంగానే రేషన్ సరుకులను అందించడంతో పాటు ఒక బడి, అంగన్ వాడి కేంద్రంతో పాటు సచివాయాలన్ని ఏర్పాటు చేస్తే అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంతో పాటు మరిన్ని సౌకర్యాలు అందే అవకాశాలు ఉన్నాయి.



రోడ్డుకూడా సరిగా లేని భారత్‌నగర్ కాలనీ

సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నాం



రోడ్డు, మురుగు కాలువలతో పాటు కనీసం సౌకర్యం లేక పోవడంతో ఇక్కడ నివాసం ఉండలేక పోతున్నాం. అయితే ఒక్కరి సంపాదనపై అందరు జీవనం చేయాలి. అద్దెలు చూస్తే విపరీతంగా ఉన్నాయి. దీంతో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో అప్పులు చేసి నివాసం ఏర్పాటు చేసుకున్నాం. భారత్ నగర్ ను అధికారులు పరిశీలించి, సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి.

నూర్జహా,
గృహిణి

సౌకర్యాల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటాం



తాను ఇటీవలే బదలీపై వచ్చి ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరించా. ఇక్కడి పరిస్థితిపై పంచాయతీ కార్యదర్శులతో చర్చించి, పంచాయతీల వారిగా సమస్యలను అడిగి తెలుసుకుంటా. దీంతో పాటు కిరికెర గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న భారత్ నగర్‌ను సందర్శించి ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడానికి తగిన చర్యలు తీసుకుంటా. ప్రధానంగా నీటి సరఫరాకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పైపు లైన్‌ను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరిస్తాం. ఇతర మౌళిక సదుపాయాల విషయంలో ఉన్న వనరులను బట్టి చర్యలు తీసుకుంటాం. కార్డుల మ్యాపింగ్ విషయంపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

వెంకటేశ్వర రెడ్డి
ఎంపిడిఒ

ఓటమి భయంతో ప్రలోభాలకు తెర

వైసిపి నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

గత 10 సంవత్సరాల బాలయ్య పాలనతో పాటు 40 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు టిడిపికి పట్టం కడుతున్నప్పటికి, టిడిపి పాలకులు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది ఏమి లేదని...అభివృద్ధి విషయంలో తాము బాలయ్యతో చర్చకు సిద్దంగా ఉన్నామని శ్వేత పత్రం తీసుకుని చర్చలకు రావాలని ఎమ్మెల్యే బాలకృష్ణకు వైసిపి నాయకులు సవాల్ విసిరారు. బాలయ్య చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో స్థానిక వైసిపి కార్యాలయంలో ఆపార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మేన్లు జబివుల్లా, బలరామిరెడ్డి, వైసిపి నాయకులు వేణురెడ్డి, కొండురు వేణుగోపాల్ రెడ్డి, మధుమతి రెడి మాట్లాడారు. నాటి ఎన్టీఆర్ నుంచి నేటి బాలయ్య వరకు నియోజక వర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. ఈ 5 సంవత్సరాల కాలంలో 24 సార్లు పర్యటించారని ఈ పర్యటన సైతం పెళ్లిల్లకు, ఇతర సొంత కార్యక్రమాలకు మాత్రమే వచ్చారని ఎద్దేవా చేశారు. ప్రజలు చెల్లించే పన్నులతో తీసుకుంటున్న వేతనంలో కాస్తా పనులు చేపట్టి సొంత నిధులతో అని చెప్పడం చూస్తుంటే హాస్యస్పదంగా ఉందన్నారు. సినీ గ్లామర్‌వల్ల కొందరు వచ్చి సెల్ఫీలు దిగితే అందరు తమకు మద్దతు ఇస్తారనే భ్రమలో నుంచి బాలయ్య బయటకు రావాలన్నారు. సినిమా డైలాగులు చెప్పి ఫోజులిస్తే ఇక్కడ ప్రజలు అమాయకులు కాదన్నారు. 30 మంది వైసిపి కౌన్సిలర్లు ఉంటే ఒక్క కౌన్సిలర్ ను టిడిపిలోకి చేర్చుకోవడానికి ఏకంగా ఎమ్మెల్యే బాలకృష్ణ రంగంలోకి దిగాడన్నారు. వైసిపి వారిని ప్రలోభాలకు గురి చేస్తున్నారని తాము వారి పార్టీ వారిని ప్రలోభాలు గురి చేయడం మొదలుపెడితే హిందూపురంలో టిడిపికి మనుగడ సైతం ఉండదన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, వైసిపి నాయకులు హనుమంత రెడ్డి, బసిరెడ్డితో పాటు పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో పాల్గొన్న నాయకులు

సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించండి : మంత్రి

ప్రజాశక్తి-రొద్దం

సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మంత్రి ఉషశ్రీచరణ్ సూచించారు. సంక్షేమ పథకాల అమలుపై మంత్రి స్థానిక వెలుగు కార్యాలయంలో మండల వ్యాప్తంగా ఉన్న వాలంటీర్లు, యానిమేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమెతో పాటు హిందూపురం ఎంపి అభ్యర్థి శాంతమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పద్మ అక్కులప్ప, ఎంపిపి చంద్రశేఖర్, రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, మారుతిరెడ్డి, అక్కులప్ప, సి.నారాయణరెడ్డి, ఎన్.నారాయణరెడ్డి, వైస్ ఎంపిపి అంజనరెడ్డి, కలిపి శ్రీనివాసులు, సర్పంచులు రూప, పరమేష్, రామాంజి, క్రిష్టప్ప, శివకుమార్ పాల్గొన్నారు.


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీ చరణ్

ఎన్నికల్లో వాలంటీర్లే కీలకం

పరిగి : 2024 ఎన్నికల్లో వాలంటీర్ల పాత్ర కీలకమని, వారు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించి ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెంచాలని మంత్రి ఉషశ్రీచరణ్ సూచించారు. స్థానిక బీరలింగేశ్వరస్వామి కళ్యాణ మండపంలో మంత్రి కార్యకర్తలతో అంతర్గత సమావేశం నిర్వహించారు. ప్రతి పంచాయతీలో వాలంటీర్ల వివరాలు తీసుకున్నారు. బీచిగానిపల్లి సర్పంచి బాలాజీ పార్టీకి దూరంగా ఉండటంతో ఆ పంచాయతీలో ఓటు బ్యాంకు మెరుగుకు పని చేయాలని సెక్రటరీకి సూచించినట్లు సమాచారం. సమావేశానికి పలువురు కీలక నాయకులు డుమ్మా కొట్టడం గమనార్హం. ఇది వైసిపి అంతర్గత సమావేశమని, పాత్రికేయులు ఫొటో తీసుకుని బయటకు వెళ్లాలని తెలపడం చర్చనీయాంశంగా మారింది.

ఓపిఎస్ పునరుద్ధరించే పార్టీకే మద్దతు : యుటిఎఫ్

ప్రజాశక్తి-రొద్దం

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించే పార్టీకే వచ్చే ఎన్నికల్లో మద్దతు ఇస్తామని ఉపాధ్యాయ సంఘాలు స్పష్టం చేశాయి. స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో శుక్రవారం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎంఇఒ-2 జయభాస్కర్ 'ఓట్ ఫర్ ఓపిఎస్' పోస్టర్లను ఆవిష్కరించారు. నరేష్ మాట్లాడుతూ ఒపిఎస్‌ను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిన పార్టీకే ఉద్యోగ, ఉపాధ్యాయుల మద్దతు ఉంటుందని తెలిపారు. యుటిఎఫ్ ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు. ఈ నెల 6 నుంచి 15వ తేదీ వరకు పోస్ట్‌కార్డు ఉద్య మం, 13 నుంచి 29వ తేదీ వరకూ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ ఒపిఎస్‌ను పునరుద్ధరిం చాలని కోరుతూ ఉద్యమం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగాధర్, ప్రధాన కార్యదర్శి మారుతి, రమేష్, గిరిస్వామి, రమేష్‌బాబు, నరేష్, ముత్యాలు, కృష్ణమూర్తి, సురేంద్రరెడ్డి, చిన్న వెంకటేష్ పాల్గొన్నారు.


'ఓట్ ఫర్ ఓపిఎస్' పోస్టర్లను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

వాహనం బోల్తా.. డ్రైవర్ మృతి

ముదిగుబ్బ : మండలంలోని రాళ్ల అనంతపురం క్రాస్ సమీపంలో జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీకొని 407 వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో ఎన్‌పి కుంట మండలం మండెంవారిపల్లికి చెందిన డ్రైవర్ నరసింహులు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పట్టణ సిఐ యతీంద్ర, జమేదారు ఇస్మాయిల్, కానిస్టేబుల్ నరేష్, నరసింహులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

లోచర్ల పెద్దారెడ్డి విగ్రహం మాయం

పుట్టపర్తి రూరల్ : ప్రశాంతిగ్రామ్ సమీపంలోని లోచర్ల పెద్దారెడ్డి కాలనీలో ఉన్న మాజీ మావోయిస్టు లోచర్ల పెద్దారెడ్డి విగ్రహాన్ని గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మాయం చేసినట్టు వైసిపి నేత, పెద్దారెడ్డి కుమారుడు లోచర్ల విజయభాస్కర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రూరల్ ఎస్ఐ కృష్ణమూర్తి శుక్రవారం సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. విజయభాస్కర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహిస్తు న్నందునే విగ్రహాన్ని ధ్వంసం చేశారని ఆరోపించా రు. ఇలాంటి పిరికిపంద చర్యలు చేపడితే భవిష్యత్తులో శ్రీధర్‌రెడ్డికి టిక్కెట్ ఇచ్చినా కచ్చితంగా ఓడిస్తామని తెలిపారు.

జనం బాగుండాలంటే జగనే సిఎం కావాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

జనం బాగుండాలంటే మరోసారి జగనే సిఎం కావాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలి పారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం 8వ వార్డు కౌన్సిలర్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో కేశవనగర్‌కు చెందిన టిడిపి కార్యకర్తలు, సానుభూతిపరులు 70 కుటుంబాలు వైసిపిలో చేరగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. 14 ఏళ్లలో చంద్రబాబు రాష్ట్రానికి ఏమీ చేయలేదు. ఒక్క కేశవనగర్ వార్డులో రూ. 81కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించామన్నారు. గతంలో చంద్రబాబు, బిజెపిని విమర్శించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు వారికి వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ వేముల జయరామిరెడ్డి, వార్డు, సచివాలయ కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, పట్టణ అధ్యక్షులు నీలూరి ప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శీన, కౌన్సిలర్లు బ్రహ్మయ్య, పెనుజూరు నాగరాజు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఐరీమ్, నాయకులు ఉడుముల రాము, అమీర్‌బాషా, ఎస్పీ బాషా పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైసిపిలో టిడిపి కార్యకర్తలు

బాధిత కుటుంబాలకు 'చిలకం' పరామర్శ

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

అన్నమయ్య జిల్లాలో ఎర్రచందనం స్మగ్లర్ల చేతిలో బలైన మండలంలోని గుట్టకిందపల్లికి చెందిన కానిస్టేబుల్ బిల్లే గణేశ్ ఇంటికి శుక్రవారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వెళ్లి గణేశ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గణేశ్ భార్య అనూష, తల్లి అలివేళమ్మ ను పరామర్శించి రూ. 20 వేలు అందజేసి జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పట్టణంలోని సాయినగర్‌కు చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు మృతిచెందగా ప్రభుత్వా సుపత్రిలో రమేశ్ మృతదేహాన్ని సందర్శించి, అతడి కుటుంబ సభ్యులకు రూ. 10వేలు ఇచ్చారు. రూ. 5 లక్షల బీమా వర్తించేలా కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట నాయకులు వెంకటరెడ్డి, వెంకటప్ప, జనసేన పార్టీ నాయకులు బెస్త శ్రీనివాసులు, నాగసుధాకర్‌రెడ్డి, గొట్లూరు జివి, ఉజ్జనప్ప, ప్యాదిండి వెంకటేశ్, రామాంజి, కడపల సుధాకర్‌రెడ్డి, ప్రతాప్, కోల నాగార్జున, రమేష్, రాజేశ్, చిలకం సుధాకర్‌రెడ్డి, బాషా ఉన్నారు.


కానిస్టేబుల్ గణేశ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చిలకం

సినిమాలే తప్ప ప్రజా సమస్యలు పట్టని ఎమ్మెల్యే : వైసిపి

ప్రజాశక్తి-లేపాక్షి

ఎమ్మెల్యే బాలకృష్ణ సినిమా షూటింగ్‌లు తప్ప నియోజకవర్గ సమస్యలు పట్టించుకోవడం లేదని వైసిపి మండలం కన్వీనర్ నారాయణస్వామి విమర్శించారు. లేపాక్షిలో శుక్రవారం వైసిపి నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బాలయ్య పదేళ్లలో నియోజకవర్గంలో చేసిందేమీ లేదన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు పిఎల చేతికి నియోజకవర్గాన్ని అప్పజెప్పారే కానీ, ఏనాడూ అభివృద్ధి గురించి కానీ పరిశ్రమల గురించి కానీ ఆలోచించలేదన్నారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు ఎన్నికలు రావడంతో మాయ మాటలు చెబుతున్నాడని మండిపడ్డారు. మండలంలో సొంత పార్టీ వాళ్ల శుభకార్యాలకు హాజరవుతారే తప్ప ప్రజల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో వైసిపిని బలపరచాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు ఆదినారాయణ, మంజునాథ్, నాయకులు ఫరూక్, ప్రభాకర్‌గౌడ్, శ్రీరాంరెడ్డి, గోపాలప్ప పాల్గొన్నారు.

బుక్కపట్నం చెరువు నింపడంలో ప్రభుత్వం విఫలం

కొత్తచెరువు : బుక్కపట్నం చెరువును హంద్రీనీవా జలాలతో నింపడంలో ప్రభుత్వం, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి విఫలమయ్యారని టిడిపి మండల కన్వీనర్ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, బోయరాజు, విమర్శించారు. కొత్తచెరువులో శుక్రవారం వారు మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో మూడు సార్లు చెరువు నింపి రైతులకు సాగునీరందించామన్నారు. జగన్ హయాంలో ఒక్కసారి చెరువుని నింపకపోగా మంత్రి పెద్దిరెడ్డి హంద్రీనీవా నీటిని చిత్తూరు జిల్లాకు తరలించుకుంటున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే 193 చెరువులను నింపుతామని ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదమన్నారు. తక్షణమే చెరువును నింపి వేసవికాలంలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో గాజుల చంద్రమోహన్, షర్ఫుద్దీన్, కొండప్ప, పెద్దన్న పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

అగళి : మండలంలోని ఇనగలూరు జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం ఆర్‌డిటి, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్‌డిటి రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున, మడకశిర సిడిపిఒ నాగమల్లేశ్వరి, అగళి పంచాయతీ విస్తరణ అధికారి పద్మ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గుర్రన్న, ఎఎస్ఐ బషీర్ హాజరై మాట్లాడారు. ముందుగా చిన్నారులకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుతం సమాజంలో ఎదురైయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలి (బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు) అనే విషయాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిటి టీం లీడర్ ఆదినారాయణ, ఉపాధ్యాయులు ముత్యాలమ్మ, మల్లేశప్ప, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లీలావతి, రొళ్ల ఏరియా టీం లీడర్ ఓబులేసు, వైద్య సిబ్బంది గీత, సాకిబాయి, లక్కమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, చిన్నారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు

కొత్తచెరువు : హిందూపురం ఎంపి, పుట్టపర్తి ఎమ్మెల్యే స్థానాలకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బెల్లం నజీర్ విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి, ఎపి ఇన్‌ఛార్జి రవి, రాజులకు 2 దరఖాస్తులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ మైనార్టీ కోటాలో అధిష్టానం తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఆయన వెంట నాయకులు మోహన్, గంగాధర్, నజీర్, మదన్మోహన్ ఉన్నారు.

పోటీకి అవకాశం కల్పించండి

హిందూపురం : హిందూపురం నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి తనకు అవకాశం కల్పించాలని కోరుతూ శుక్రవారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో అమానుల్లా బయోడేటా అందజేశారు. ఆయన మాట్లాడుతూ మొదటి నుంచి పార్టీ అభివృద్ధి కోసం పని చేశానన్నారు. గతంలో కూడా కోరానని, ఈ ఎన్నికల్లోనైనా అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.జమీల్, ఫయాజ్, మహబూబ్‌బాషా, అక్రమ్ పాల్గొన్నారు.

11న సామాజిక ఐక్యత సభ

పెనుకొండ : బహుజనుల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో ఈ నెల 11వ తేదీ 'బహుజన చైతన్య వేదిక' ఆధ్వర్యంలో 'సామాజిక ఐక్యత సభ' నిర్వహిస్తున్నట్లు వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ తెలిపారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ న్యాయపరమైన, భూసమస్యలు, తదితర సమస్యలపై బహుజనుల్లో చైతన్యం తేవడమే సభ ముఖ్యఉద్దేశ్యం అన్నారు. కార్యక్రమంలో వేదిక గౌరవాధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి

గుడిబండ : మండలంలోని మద్దనకుంట గ్రామంలో ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని శుక్రవారం గ్రామస్తులు తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో 683 మంది ఓటర్లు ఉన్నారని, ఓటు వేసేందుకు కెకె పాల్యం వెళ్లాల్సి ఉందని, దీంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో మద్దనకుంట జడ్పీ హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో తిప్పేస్వామి, భూతరాజు, రాజప్ప, జగదీష్, చంద్రప్ప, నరసింహప్ప, నాగరాజు, హనుమంతరాయ ఉన్నారు.

చేనేత పరిశ్రమను కాపాడుకుందాం

ప్రజాశక్తి-సోమందేపల్లి

చేనేత పరిశ్రమను కాపాడుకుందామని ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో శుక్రవారం చేనేత కార్మిక సంఘం జిల్లా మొదటి మహాసభ నిర్వహించారు. ముందుగా జింకా చలపతి చేనేత పతాకా విష్కరణ చేశారు. అనంతరం తిరంపుర నారాయణ వేదికలో మహాసభ నిర్వహించారు. ఎపి చేనేత సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాధవస్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, నాయకులు ఆంజ నేయులు, మధు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జెవి.రమణ, ఎఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ చేనేతల సమస్యలపై మాట్లాడారు. అనంతరం సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.

పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించండి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

1 నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండ జోల్ మాత్రలు వేయించాలని జిల్లా వైద్యాధికారి ఎస్‌వి.కృష్ణారెడ్డి ఆదేశించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయర మండలంలోని ఎను ములపల్లి ఉన్నత పాఠశాలలో పిల్లలకు మాత్రలు వేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రభు త్వ, ప్రయివేట్ విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఈ మాత్రలు వేస్తారన్నారు. మిగిలిపోయిన పిల్లలకు ఈ నెల 16వ తేదీ వేస్తారన్నారు. పిల్లల్లో నీరసం, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచ నాలు, బరువు తగ్గడం, చదువుపై ఏకాగ్రత లేకపో వడం, తదితర వాటికి నులిపురుగులే కారణమ న్నారు. మాత్రలు వేసుకున్న తర్వాత ఏదైనా రుగ్మత తలెత్తితే వెంటనే వైద్యసిబ్బందిని సంప్రదించాల న్నారు. కార్యక్రమంలో స్కూల్ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నివేదిత, డెమో బాబాఫకృద్దీన్, డిపిఎంఒ కెసి.నాయక్, కోఆర్డినేటర్ రాజేష్ వైద్యాధికారి డాక్టర్ జోష్నా, సిహెచ్ఒ నగేష్, సిడిపిఒ గాయత్రి, వైద్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


నులిపురుగుల మాత్రలు వేస్తున్న డిప్యూటీ డిఎంహెచ్ఒ మంజువాణి

మడకశిర : మండలంలోని గౌడనహళ్లి జడ్పీ హైస్కూల్‌లో డిప్యూటీ డిఎంహెచ్ఒ మంజువాణి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని డాక్టర్ మాధుర్యను ఆదేశించారు.

హిందూపురం : రక్తహీనత నివారణకు నులిపురుగుల నివారణ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరమని లక్ష్మీపురం వైద్యాధికారిణి మంజుశ్రీ పేర్కొన్నారు. పట్టణం, రూరల్ మండల వ్యాప్తంగా వైద్యాధికారు లు, సిబ్బంది పెద్దఎత్తున అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముస్తఫా, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పద్మలీల, లక్ష్మీదేవి, అలివేలు, హసీనా పాల్గొన్నారు.

'శ్రీచైతన్య'లో ఘనంగా క్రీడాదినోత్సవం

గోరంట్ల : పట్టణంలోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం వార్షిక క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎజిఎం సుబ్బారెడ్డి, సిఐ సుబ్బరాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సిఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మోహన్‌రెడ్డి, ఎఒ నాగరాజు, డీన్ అభినవ్, కోఆర్డినేటర్ నాగభూషణ, అనిత, త్రివేణి, సునియబాను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా సబ్ జూనియర్ బాలుర హాకీ జట్టు ఎంపిక

ధర్మవరం టౌన్ : హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకూ కర్నూలులో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలుర హాకీ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టును శుక్రవారం హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, జిల్లా సెక్రటరీ బి.సూర్యప్రకాష్, జిల్లా అధ్యక్షులు బివి.శ్రీనివాసులు ప్రకటించారు. జట్టు వివరాలు.. వంశీకృష్ణ(కెప్టెన్), మహేష్, అభిషేక్, ఫజులుద్దీన్, శబరీష్‌గౌడ్, శివప్రసాద్, వెంకట్, అభిషిక్త్, రితీష్, రవితేజ, గణేష్, సంతోష్, అఖిల్‌కుమార్‌రెడ్డి, సాధిక్‌వలి, సంతోష్‌కుమార్‌రెడ్డి, సాత్విక్, అభిరామ్, ఆదికేశవ, రాంచరణ్, కోచ్‌గా ఎస్.హసేన్. ఎంపికైన క్రీడాకారులకు ఎంఎంఎస్ కార్పొరేట్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఎన్.మహమ్మద్అస్లాం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాకీ సత్యసాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గౌరీప్రసాద్, జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్ పాల్గొన్నారు.

15లోపు ఈ క్రాప్, ఈకేవైసీ చేసుకోవాలి

లేపాక్షి : ఈ నెల 15వ తేదీ లోపు ఈ క్రాప్ నమోదు, ఈకేవైసీ చేసుకోవాలని హిందూపురం ఎడి అల్తాఫ్ అలీఖాన్ సూచించారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం అధ్యక్షులు ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఎడి మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధరతో కందులు, రాగులు కొనుగోలు చేస్తుందన్నారు. సమావేశం లో జడ్పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, మండలి సభ్యులు గోపాలప్ప, తిప్పన్న, శంకర్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ నారాయణస్వామి పాల్గొన్నారు.

గాండ్లపెంట : స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆర్‌బికె ఛైర్మన్ వైవి.శంకర్‌నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఎఒ లక్ష్మీప్రియ, కదిరి ఎడిఎ సత్యనారాయణ పాల్గొన్నారు. రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ, ఈక్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు.

ముదిగుబ్బ : మండలంలో రబీ సీజన్‌లో సాగు చేసిన పంటల వివరాలను 15వ తేదీలోపు ఈ క్రాప్ చేయించుకోవాలని ఎఒ లక్ష్మీనరసింహ తెలిపారు. ఖరీఫ్‌లో సాగుచేసిన కంది పంటను క్వింటాల్ రూ. 3,800 చొప్పున మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కంది పంట సాగు చేసిన రైతులు వారి వివరాలను స్థానిక రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలన్నారు.

'బిఎస్ఆర్' పాఠశాలకు కేతా లోకేష్ విరాళం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలోని బిఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాలకు శుక్రవారం 16వ వార్డు కౌన్సిలర్ కేతా లోకేష్ రూ. 5వేలు అందజేశారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 210 మంది విద్యార్థుల కు రోజూ సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకూ స్టడీ హవర్స్ నిర్వహిస్తున్నారు. వారికి సాయంత్రం అల్పాహారం అందజేశారు. ఎంఇఒ-2 గోపాల్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదన్నారు. హెచ్‌ఎం ఉమాపతి మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు తక్కువ సమయం ఉందని, విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చున్నారు. స్టడీ హవర్స్ మార్చి 18వ తేదీ వరకూ కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ బైముతక రమణ, ఉపాధ్యాయులు రామకృష్ణనాయక్, మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, సేతు మాధవ్ పాల్గొన్నారు.


విద్యార్థినులకు అల్పాహారం అందిస్తున్న ఎంఇఒ గోపాల్, లోకేష్

పాఠశాలలో వంట పాత్రలు చోరీ

లేపాక్షి : మండలంలోని చోళసముద్రం ఉన్నత పాఠశాలలో గురువారం రాత్రి వంట పాత్రలు చోరీకి గురయ్యాయని ఇన్‌ఛార్జి హెచ్‌ఎం చంద్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు. హిందూపురం వెళ్లే దారిలో ఉన్న జడ్పీ హైస్కూల్‌లోని వంట గది తాళాలను గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి రూ. 25వేల విలువ చేసే వంట పాత్రలను ఎత్తుకెళ్లారన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

పశుగ్రాసం అగ్నికి ఆహుతి

పుట్టపర్తి క్రైమ్ : మున్సిపాలిటీ పరిధిలోని కోవెలగుట్టపల్లికి వెళ్లే ప్రధాన రహదారిలో సత్యసాయి సెంట్రల్ ట్రస్టు గోకులంలోని ఆవుల కోసం పెంచిన పశుగ్రాసం శుక్రవారం మధ్యాహ్నం అగ్నికి ఆహుతైంది. సమాచారం తెలుసుకున్న గోకులం అధికారులు అక్కడికి చేరుకొని అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారు రావడం ఆలస్యం కావడంత అక్కడే ఉన్న కూలీలతో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అర్ధ ఎకరాలో పశుగ్రాసం మంటల్లో కాలిపోయింది.

అంధకారంలో దొమ్మర గుడిసెల కాలనీ

పుట్టపర్తి అర్బన్ : మున్సిపాలిటీ పరిధిలోని కర్నాటక నాగేపల్లి దొమ్మరి గుడిసెల కాలనీలో వీధిలైట్లు వెలగక అంధకారంలో ఉన్నామని ఆ కాలనీవాసులు తెలిపారు. స్థానికులు మాట్లాడుతూ కాలనీలో దాదాపు 40 కుటుంబాలు ఉన్నాయని, కొన్ని నెలలుగా వీధిలైట్లు వెలగకపోవడంతో రాత్రి వేళ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఓ వైపు కొండ గుట్టలు, మరో వైపు ప్రధాన రహదారి ఉండడంతో రాత్రి సమయంలో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళనలకు గురవుతున్నామన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పుట్టపర్తి క్రైమ్ : మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో శనివారం ఉదయం 7 నుంచి సాయం త్రం 6 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ నారాయణమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా పట్టణంతో పాటు కర్నాటక నాగేపల్లి, కోవెలగుట్టపల్లి, రాయలవారిపల్లి, ఎనుములపల్లి, గోకులం, బ్రాహ్మణపల్లి, బ్రాహ్మణపల్లి తండా, బీడుపల్లి, బీడుపల్లితండా, ప్రశాంతి గ్రామ్, పెద్దకమ్మవారిపల్లి ప్రజలు గమనించాలన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగన్నాథప్రసాద్

మడకశిర ఎమ్మెల్యేగా పోటీ చేస్తా

మడకశిర రూరల్ : ఎమ్మెల్యే అభ్యర్థిగా మాలలకు అవకాశం ఇవ్వాలని ఆ సామాజిక వర్గానికి చెందిన హల్లికెర జగన్నాథప్రసాద్ కోరారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మడకశిర నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడ్ కావున మూడు సార్లు మాదిగలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఇకనైనా మాలలకు అవకాశం ఇవ్వాలని కోరారు. మాల సామాజిక వర్గమైన తనకు వైసిపి టికెట్ కేటాయించాలని కోరారు. లేనిచో మాలల తరపున స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు.

సమ్మె బాటలో ఆశా కార్యకర్తలు

అమరాపురం : అరెస్టు చేసిన ఆశా వర్కర్లను విడుదల చేసేంత వరకూ మండలంలోని ఆశా వర్కర్లు విధులకు హాజరుకామని సమ్మె కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల వ్యాప్తంగా ఉన్న వైద్య ఆరోగ్యశాఖ ఆశా వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మీదేవి, మంజుల, కెంచమ్మ, జయలక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

టిడిపి బిసిల పార్టీ : బికె

ప్రజాశక్తి -పెనుకొండ

బిసిలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ టిడిపి అని జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య అధ్యక్షతన జయహో బిసి సభ నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా నియోజకవర్గ పార్టీ పరిశీలకులు నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మినారాయణ, పూల నాగరాజు హాజరయ్యారు. బికె పార్థసారథి మాట్లాడుతూ దేశంలోనే బిసిలకు రాజకీయ ప్రాధాన్యం ఇచ్చిన పార్టీ టిడిపి అన్నారు. రాజకీయంగా అవకాశాలు, రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్‌టిఆర్‌దే అన్నారు. బిసిల ఓట్లతో గద్దెనె క్కిన జగన్ వారికి మొండిచేయి చూపారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి బిసిల సత్తా ఓట్ల రూపంలో చూపి బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గీతా హను మంతు, గిరి, జనసేన నాయకులు లోకేష్, టిడిపి నాయకులు గంగలకుంట రమణ, పాండురంగప్ప, శివశంకర్, చిన్న వెంకటరాముడు, కేశవయ్య, చిన్నప్పయ్య, అశ్వర్థప్ప, శ్రీనివాసులు, గోవిందప్ప, సిద్దయ్య, సిద్దలింగప్ప, నరహరి, లక్ష్మిరెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణరెడ్డి, రామకృష్ణ, అనసూయమ్మ, గాయత్రి, రవిశంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బికె, నరసింహారావులకు సన్మానం

పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద టిడిపి బలిజ నాయకులు జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి, నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ నరసింహారావుని శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో నాగమణి, పి.శ్రీనివాసులు, 3వ వార్డ్ కౌన్సిలర్ గిరి, అశ్వర్థ, ఆవుల నరేంద్ర, దోని లక్ష్మినారాయణ, చంద్రమౌళి(నాని), జనసేన లోకేష్, హరీష్, తోటగేరి శివ పాల్గొన్నారు.

టిడిపితోనే పేదల జీవితాల్లో వెలుగు

ధర్మవరం టౌన్ : టిడిపి అధికారంలోకి వస్తేనే పేదల జీవితాల్లో వెలుగులు ఉంటాయని పార్టీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షుడు పరిశే సుధాకర్ పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా టిడిపి పట్టణ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని 36వ వార్డులో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి మినీ మేనిఫెస్టో, సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు భీమనేని ప్రసాద్‌నాయుడు, మాదన మహేశ్వరి, మాదన సుబ్బయ్య, శీలామూర్తి, జిలకర శీన, అత్తర్ రహీంబాషా, రాళ్లపల్లి షరీఫ్, మారుతీస్వామి, చట్టా లక్ష్మీనారాయణ, కరెంటు ఆది, మాధవరెడ్డి, గోసల శ్రీరాములు, బడిగింజల రమణ, తోట నారాయణ స్వామి, యుగంధర్, చెలిమి శివరాం, ఇర్షాద్, నాగేంద్ర పాల్గొన్నారు.

అరాచక ప్రభుత్వాన్ని తరిమికొడదాం

బుక్కపట్నం : అరాచక ప్రభుత్వాన్ని తరిమికొట్టి టిడిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొద్దామని మండల టిడిపి నాయకులు తెలిపారు. బుక్కపట్నంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లా డుతూ రాష్ట్రం, నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పల్లె రఘునాథ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ మలిరెడ్డి, పెదరాసు సుబ్రహ్మణ్యం, సాకే యశోదరాయుడు, గంగాధర్, లావణ్యగౌడ్, నారాయణస్వామి, శ్రీరాములు, సయ్యద్‌బాషా, అబ్దుల్ వాజిద్, సుధీర్, మంజునాథ్, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

అట్టహాసంగా 'జయహో బిసి'

నల్లచెరువు : వైసిపి ప్రభుత్వం బిసిలను మోసం చేసిందని, కావున బిసిలందరూ ఏకమై 2024 ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. స్థానిక గీతా మందిరంలో టిడిపి మండల కన్వీనర్ రాజశేఖర్ అధ్యక్షతన ' జయహో బిసి సభ' ఘనంగా నిర్వహించారు. నాయకు లు మాట్లాడుతూ బిసిల ఓట్లతో గద్దెనెక్కిన సైకో జగన్ వారిని అణచివేసే కార్యక్రమం చేపట్టారన్నారు. బిసిలను అన్ని విధాలుగా ఆదుకున్న ఘనత టిడిపిదే అన్నారు. కార్యక్రమంలో పర్వీన్‌బాను, పవన్ కుమార్‌రెడ్డి, బండారు మనోహర్‌నాయుడు, సోంపాలెం నాగభూషణ, బంగారు కృష్ణమూర్తి, మాబూ సాబ్, గంగయ్య, అంజనప్ప, రమణ, గుత్తా ప్రసాద్, అశ్వర్థనాయుడు, నాగభూషణనాయుడు, రామ్మో హన్, వేమనారాయణ, శ్రీరాములు, రామకృష్ణ, దేవళం వేణు, బషీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.


వేదికపై అభివాదం చేస్తున్న బికె పార్థసారథి, నాయకులు

చంద్రబాబుతోనే ఎపి అభివృద్ధి

ఓబుళదేవరచెరువు : చంద్రబాబుతోనే ఎపి అభివృద్ధి సాధ్యమని, పుట్టపర్తి అభివృద్ధి చెందాలంటే పల్లె రఘునాథ్‌రెడ్డిని గెలిపించుకోవాలని టిడిపి నాయకులు పేర్కొన్నారు. స్థానిక ఐటిఐ కళాశాలలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. పల్లెకు మద్దతుగా నియోజకవర్గంలో అందరం కలిసికట్టుగా పని చేసి టిడిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమం లో మండల కన్వీనర్ జయచంద్ర, పిట్ట ప్రభాకర్‌రెడ్డి, అంజనప్ప, బడిశం రామాంజనేయులు, జాకీర్ అహ్మద్, ఓబుళరెడ్డి, నిజాంవలి, రామానాయుడు, పీట్ల సుధాకర్, షానవాజ్, ఇర్షాద్, షబ్బీర్, చాంద్ బాషా, షాను, శ్రీనివాసులు, నరసింహులు, నారపరెడ్డి, అంజన్‌రెడ్డి, సురేష్, శంకర పాల్గొన్నారు.